# ఆగని మద్యం దందా..!

- ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు...
- మండలంలో 24 గంటలు మద్యం అమ్మకాలు... పట్టించుకోని అధికారులు...
- బెల్టు అమ్మకాలపై చక్రం తిప్పుతున్న సిండి(కేటుగాళ్లు)



బూర్గంపహాడ్,

బూర్గంపాడు మండలంలో మద్యం దందా జోరుగా కొనసాగుతుంది. ఈ దందాపై గత కొన్ని రోజులుగా వార్తాపత్రికలలో, సామాజిక మాధ్య మాలలో వార్తలు ప్రచురించినప్పటికీ అధికారుల అండతో ఈ మధ్య మూడు పూలు, ఆరుకాయలుగా ఆగకుండా నడుస్తుంది. మండలం వ్యాప్తంగా ఉన్న ఐదు వైన్ షాపుల నుండి అనుబంధంగా ఉన్న సుమారు 200నుండి 250 బెల్ట్ షాపుల ద్వారా 24 గంటలు మద్య అమ్మకాలు కొనసాగుతున్నాయి. మండలంలో కొత్తగా ఏర్పడిన షాపులో యజమా నులు సిండికేట్‌గా మారి అధికారులకు ముడుపులు అప్పజెప్పి ఇష్టారాజ్యంగా మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. మండలంలో నిత్యం లక్షల వ్యాపారం కల్తీ, అక్రమ మద్యం ద్వారా కొనసాగుతుంది.

**24 గంటలు మద్యం అమ్మకాలు...**

బూర్గంపాడు మండలంలో అధిక ధరలకు మద్య అమ్మకాలు రాత్రి పగలు తేడా లేకుండా 24 గంటలు కొనసాగుతున్నాయి. వైన్ షాప్ నిర్వాహకుల అండతో మండలంలోని చాలాచోట్ల ఉన్న బెల్ట్ షాప్లు తెల్లవారు తెరిచే ఉంటున్నాయి. మండలంలో మద్యం ఏరులై పారుతోందని చెప్పవచ్చు. కొత్తగా ప్రారంభమైన వైన్స్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు అధిక ధరలకు మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఒక్కొక క్వార్టర్ కి 20నుంచి 30రూపాయిల వరకు అధికంగా తీసుకోని బెల్ట్ షాపులకు మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో బెల్ట్ నిర్వాహకులు మరొక 30రూపాయిలు అధికంగా తీసుకోని అమ్మకాలు చేస్తున్నారు.

**పట్టించుకోని అధికారులు...**

అక్రమ మద్యం, అధిక ధరలకు మద్యం అమ్మకాలను నిర్మూలించాల్సిన అధికారులు ఈ మద్యం దందాపై పట్టించుకోని పరిస్థితుల్లో లేరు. మండలంలో విచ్చలవిడిగా బెల్ షాప్ లు నిర్వహణ కొనసాగుతున్నప్పటికీ, వాటి ద్వారా అధిక రేట్లకు మద్యం అమ్మకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉంది. ముందుగానే సిండికేట్ నిర్వాహకులు అధికారులతో ఒప్పందం కుదుర్చుకొని ఈ దందా కొనసాగిస్తున్నట్లుగా గుసగుసలు వినపడుతున్నాయి.

**బెల్టు అమ్మకాలపై చక్రం తిప్పుతున్న సిండి(కేటుగాళ్లు)**

మండలంలో కొత్తగా వైన్ షాపులు దక్కించుకున్న యజమానులు సిండికేట్ గా మారి బెల్ట్ అమ్మకాలపై తమదైన శైలిలో చక్రం తిప్పుతున్నారు. అనేకసార్లు సామాజిక మాధ్యమా లలో, పత్రికల్లో మద్యం దందాపై వార్తలు వచ్చిన ప్పటికీ, వాటిని లెక్కచేయకుండా అధికారులతో సన్నిహితంగా ఇష్టానుసారంగా బెల్ట్ అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఈ దందా వల్ల ప్రభుత్వంతోపాటు సామాన్య ప్రజలు ఎంతగానో నష్టపోతున్నారు. సిండి(కేటుగాళ్లు) మాత్రం కోట్లు గడిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ కేటగాళ్లపై దృష్టి సారించి అక్రమమద్యం అమ్మకాలపై ఉక్కు పాదం మోపాలని ప్రజల కోరుకుంటున్నారు.



# 'గాడ్జెట్స్'తో సృజనాత్మకత లోపిస్తుంది

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- ఘనంగా రెసోనెన్స్ కళాశాల 'రెసోఫెస్ట్'

హైదరాబాద్, డిసెంబర్19(కెరటం ప్రతినిధి)




'గాడ్జెట్స్' అతిగా వాడటం వల్ల సృజనాత్మకత లోపిస్తుందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యనా యుడు హెచ్చరించారు. రెసోనెన్స్ కళాశాల హైదరా బాద్ ఆధ్వర్యంలో కళాశాల ఫెస్టివల్ 'రెసోఫెస్ట్' ను ఈరోజు గచ్చిబౌలి స్టేడి యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైనంత వరకు ఉపయోగిం చాలన్నారు. అధికంగా ఉపయోగిస్తే వ్యక్తిత్వంపై ప్రభావం చూపుతుందన్నారు. ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పో తామని తెలిపారు. ప్రతిదానికి గూగుల్ పై ఆధారపడతున్నారన్నారు. పిల్లలు క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మాతృభాషలో అనర్గళంగా మాట్లాడటం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు. తరువాత ఇతర భాషలు నేర్చుకోవా లన్నారు. విద్య డిగ్రీ కోసం కాదన్నారు. ప్రాపంచిక జ్ఞానాన్ని పెంపొందించు కోవడం కోసమన్నారు. మీరు పొందిన జ్ఞానం, మీ విధిని ప్రకాశవంతం చేస్తుందన్నారు.

ఈ రెసోఫెస్ట్ ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సాగింది. రెసోనెన్స్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ఇతర ప్రముఖులతో పరస్పర చర్చలు జరిగాయి. ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, వైద్య కళాశాలల టాపర్‌లకు రెసోఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక, క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెసోనెన్స్ ఎడ్యువెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కే వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు దీవెనలతో రాష్ట్రంలో సంక్షేమ పాలన

- ఏసుక్రీస్తు బోధనలే ప్రతి ఒక్కరికీ అనుసరణీయం
- సమాజ శాంతిని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు
- పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు
- సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులకు దీవెనలు అందించిన పాస్టర్లు

కొత్తగూడెం, డిసెంబర్19(కెరటం ప్రతినిధి)



ఏసుక్రీస్తు దీవెనలతో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అందాల్సిన అభివృద్ధి ఫలాలను అందించేందుకు అడుగులు వేస్తోందని, ఏసుక్రీస్తు బోధనలే ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని, సమాజ శాంతిని ఆకాంక్షించిన గొప్ప వ్యక్తి ఏసుక్రీస్తు అని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు అన్నారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు స్థానిక పట్టణ కాంగ్రెస్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ. డాక్టర్ ప్రేమదాస, రెవ. మహేష్, రెవ. భూషణం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుకి దీవెనలు అందచేశారు. తదంతనరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ.. క్రిస్మస్ అనేది ప్రేమ, సామరస్యం వేడుకల సీజన్ అన్నారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని జరుపుకోవడానికి ఇది ఒక ప్రత్యేక సమయమని, ఈ పండుగను అందరూ ఎంతో ఉత్సాహంతో పాటు ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. ఏసుక్రీస్తు ప్రపంచ శాంతిని ఆకాంక్షించిన దార్శినికమైన వ్యక్తి అని, ఆయన బోధనలు అనుసరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, భట్టు మురళి నాయక్, కొర్రాజుల విజయ్, కోటి, ఓబీసీ రూరల్ అధ్యక్షులు కట్టా సోమయ్య, రాము నాయక్, అరిగే గోపి, వానపాకుల రాంబాబు, భుక్యా గిరి ప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు మధు, ప్రవీణ్, ఓలపల్లి రాంబాబు, ఇమ్మన్యూల్, ఐఎన్‌టియూసీ నాయకులు వన్నాపురం శ్రీను, రవూఫ్, లక్ష్మణ్, వేమా రాంబాబు, దేవా



మహిళా కాంగ్రెస్ మురారి పద్మ పాల్గొన్నారు.